


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 343 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ మంగళవారం జులై 08 2025

## కేసులకు భయపడేది లేదు...

## జగన్ జెండా వదిలేది లేదు: పేర్ని నాని

-సత్తెనపల్లి పోలీసుల విచారణకు హాజరైన పేర్ని నాని

-అధికార పార్టీ ఒత్తిడితోనే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపణ

-పోలీసులు అమాయకులు, బదిలీలకు భయపడుతున్నారని వెల్లడి

-రాష్ట్రంలో సైకో, నరకాసుర పాలన అంటూ తీవ్ర విమర్శలు

"ఎన్ని కేసులు పెట్టినా, ఎన్నిసార్లు విచారణకు పిలిచినా భయపడేది లేదు. జగన్ జెండాను వదిలే ప్రసక్తే లేదు" అంటూ మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నాని అధికార కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తనపై నమోదైన కేసు విచారణలో భాగంగా సోమవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌కు హాజరైన పేర్ని నాని... విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**అధికార పార్టీ ఒత్తిడితోనే కేసులు..!**



"గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెంటపాళ్ల గ్రామంలో పర్యటించినప్పుడు నేను కూడా ఆయన వెంట ఉన్నాను

6

## జగన్ కేసుల విచారణను వేగవంతం చేయాలి

- దేవినేని ఉమా డిమాండ్

- అసెంబ్లీకి రాలేని జగన్ ప్రతిపక్షానికి కూడా పనికిరారు: దేవినేని ఉమా

-బెయిల్ పై ఉంటూ చట్టబద్ధ సంస్థలను బెదిరిస్తున్నారని ఆరోపణ

-11 సీట్లు వచ్చినా వైసీపీ నేతలు బుద్ధి మార్చుకోవడం లేదని మండిపాటు



6

## జడ్జి అధికారిక నివాసంలో భారీగా నగదు దొరకడం

# ఘోరమైన నేరం

-ఈ విషయంలో కేంద్రం నిస్సహాయ స్థితిలో ఉంది: ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

-జస్టిస్ యశ్వంత్ వర్మ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయలేకపోతున్నామన్న ఉపరాష్ట్రపతి

-మూడు దశాబ్దాల నాటి సుప్రీంకోర్టు తీర్పే ఇందుకు కారణమని వెల్లడి

-న్యాయమూర్తులను కాపాడాలి కానీ, ఇలాంటి ఘటనలు ఆందోళనకరం అన్న ధన్‌ఖడ్

-కేరళ పర్యటనలో భాగంగా న్యాయ విద్యార్థులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు



6

## అంతరిక్షం నుంచి ఇస్రో చైర్మన్‌తో మాట్లాడిన

# శుభాంశు శుక్లా

-ప్రస్తుతం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుక్లా

-యాక్సియమ్-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌లో పరిశోధనలు

-ఆరోగ్యం, మిషన్ పురోగతి, శాస్త్రీయ ప్రయోగాలపై ఇస్రో చైర్మన్ కు వివరణ

-ఈ మిషన్ పరిశోధనలు గగన్‌యాన్‌కు అత్యంత కీలకమని స్పష్టం చేసిన ఇస్రో

భారత ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌కు కీలకమైన సమాచారాన్ని అందిస్తూ, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి భారత వ్యోమగామి శుభాంశు శుక్లా ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్‌తో మాట్లాడారు. యాక్సియమ్-4 (ఏఎక్స్-4) మిషన్‌లో భాగంగా ఐఎస్-ఎస్‌లో ఉన్న శుక్లా, జూలై 6న ఇస్రో ఛైర్మన్‌కు ఫోన్ చేసి తన ఆరోగ్యం, మిషన్ పురోగతి, నిర్వహిస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి వివరించినట్లు ఇస్రో సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది.

6



## తెలంగాణలో

# జాతీయ క్రీడలు నిర్వహించాలి

ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో రేవంత్ భేటీ

'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' రాష్ట్రానికి కేటాయించాలని కోరిక

క్రీడా వసతుల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని మనవి

క్రీడాకారులకు రైలు ఛార్జీల రాయితీ పునరుద్ధరించాలని డిమాండ్

తెలంగాణలో క్రీడారంగానికి పెద్దపీట వేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన సోమవారం కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో సమావేశమయ్యారు. తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వేదికగా మార్చేందుకు అవకాశం కల్పించాలని ఈ భేటీలో ఆయన కేంద్రమంత్రిని కోరారు.

6



## పవన్ ను హీరోగా చూడటం కాపుల ఖర్మ:

-జక్కంపూడి రాజా

-రంగా, ముద్రగడలాంటి వారే కాపులకు నిజమైన హీరోలు అన్న జక్కంపూడి

-చంద్రబాబును సీఎం చేయడానికే పవన్ పార్టీ పెట్టారా? అని ప్రశ్న

-చంద్రబాబు ఎప్పుడు సీఎం అయినా మహిళలు, రైతులు

-మోసపోవడం ఖాయమన్న బొత్స



6

## టీడీపీలో కష్టపడేవారికే

# పదవులు..

-ఈ నెలాఖరులోగా ఏఎంసీ, దేవాలయ కమిటీల నియామకం పూర్తి చేస్తామన్న మంత్రి

-గత పొరపాట్లు పునరావృతం కానివ్వం.. పార్టీలో సంస్కరణలు తెస్తామని వెల్లడి

-ప్రతి 4 నెలలకోసారి కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా ప్రత్యేక కార్యక్రమాలకు ప్రణాళిక

-త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఈ ఏడాదే నిరుద్యోగ భృతి ఇస్తామన్న లోకేశ్



టీడీపీలో ఇకపై కష్టపడి పనిచేసే వారికే పదవులు దక్కుతాయని, ఈ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి గౌరవించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన అన్నారు. నెల్లూరులోని అనిల్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ పాల్గొని కీలక ప్రసంగించారు.

## ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోంది

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

-గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని వెల్లడి

-ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శ

6



# పార్టీ పరంగా కార్యకర్తలు.. ప్రభుత్వంలో ప్రజలే చంద్రబాబు తొలి ప్రాధాన్యత : ప్రత్తిపాటి

-అనైక్యత, అభిప్రాయబేధాలతోప్రభుత్వానికి.. పార్టీకి చెడ్డపేరు వస్తోంది. ఇప్పటికైనా తీరు మార్చుకోండి.

-నియోజకవర్గ గెలుపులో పట్టణ క్యాడర్ పనితీరే కీలక పాత్ర పోషిస్తోంది.

- శాశ్వత అధికారమే మనందరి ఏకైక లక్ష్యమని గ్రహించండి- చేసిన పనిని చెప్పుకుంటే చాలు.. మరేపార్టీకి రాష్ట్రంలో పుట్టగతులుండవు.

- వైసీపీ దుష్ప్రచార కట్టడిలో పార్టీ శ్రేణులు మెరుపువేగంతో స్పందించాలి.

- బూత్..క్లస్టర్.. యూనిట్ ఇన్ ఛార్జ్ లు.. పార్టీ శ్రేణులకు ప్రత్తిపాటి దిశానిర్దేశం.







**అక్షర విజేత చిలకలూరిపేట**

కూటమిప్రభుత్వ ఏడాది పాలన... ప్రభుత్వ పనితీరు.. ప్రజలకు అందించిన సంక్షేమం.. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత టీడీపీ శ్రేణులదేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. పదవులు పొందిన వారు ప్రజల్లోకి వెళ్లకపోతే కోరి సమస్యలు కొని తెచ్చుకున్నట్టేనని ప్రత్తిపాటి తెలిపారు. శాశ్వత అధికారమే లక్ష్యంగా, గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలన్నారు.

సోమవారం ఆయన స్థానిక క్యాంప్ ఆఫీసులో, పార్టీ కార్యాలయంలో బూత్..క్లస్టర్..యూనిట్ ఇన్ ఛార్జ్ లు, నాదెండ్ల, యడ్లపాడు మండల నాయకులతో సమావేశమయ్యారు. 'సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశం' ప్రధాన ఉద్దేశాన్ని.. ప్రభుత్వ ఆలోచనల్ని... పార్టీ భవిష్యత్ లక్ష్యాలను ప్రత్తిపాటి వారికి వివరించారు.ప్రధానంగా పట్టణపరిధిలోని ఇన్ ఛార్జ్ లు.. కే.ఎస్.ఎస్ (కుటుంబసాధికార సారథి) లు ప్రభుత్వ పనితీరును విస్తృతంగా ప్రచారం చేయాలని, మైటీడీపీ యాప్ లో ఎప్పటికప్పుడు తమ పరిధిలోని 50 ఇళ్ల వివరాలు నమోదు చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వ పథకాలు..రాయితీలను పార్టీ శ్రేణులు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్.ఎస్.ఎమ్.ఈ పార్కులు, కేంద్ర రాష్ట్రప్రభుత్వ సబ్సిడీ రుణాలతో శ్రేణులు మెరుగైన భవిష్యత్ కు బాటలు వేసుకోవచ్చని ప్రత్తిపాటి చెప్పారు. వైసీపీ చేయలేని అభివృద్ధి..సంక్షేమాన్ని కూటమిప్రభుత్వం ఏడాదిలోనే చేసింది పదవులు పొందిన వారు ప్రజల్లో తిరగాల్సిందేనని, తమకు బాధ్యతలేదన్నట్టు వ్యవహరిస్తే వారే నష్టపోతారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఏడాదిపాలనపై ప్రజల సంతృప్తి ఎలా ఉందో తెలుసుకోవాల్సిన బాధ్యత బూత్..క్లస్టర్..యూనిట్ ఇన్ ఛార్జ్ లు..కే.ఎస్.ఎస్ లదేనన్న ప్రత్తిపాటి. ప్రతి ఇంటికీ వెళ్లి.. గత ప్రభుత్వ పాలనకు.. కూటమి ఏడాదిపాలన మధ్య వ్యత్యాసాన్ని అర్థమయ్యేలా వివరించాలన్నారు. గత పాలకులు బటన్ నొక్కుడుపేరుతో చేసిన మోసాల్ని.. పాలన ముసుగులోసాగించిన దోపిడీని ప్రజలకు వివరించాలన్నారు. ఐదేళ్లలో వైసీపీ చేయలేని అభివృద్ధి.. సంక్షేమం కూటమిప్రభుత్వం కేవలం సంత్సరంలోనే చేసినదాన్ని ప్రజలకు ఓపిగ్గా వారికి వివరించాలన్నారు. గ్రామాల్లోని ఎన్నారైలను సంప్రదించి వారిని పీ-4లో భాగస్వాముల్ని చేయాలన్నారు. గ్రామనాయకత్వం పీ-4పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బూత్ కన్వీనర్లు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తే టీడీపీ గెలుపు నల్లేరుపై నడకే అవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. ప్రతి కన్వీనర్ తన పరిధిలోని 400-500 ఇళ్లలోని వారికి ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. మన నాయకత్వం రాష్ట్రానికి... ప్రజలకు చేసిన మంచి గురించి చెప్పుకుంటే చాలని, రాష్ట్రంలో మరేపార్టీకి పుట్టగతులు కూడా ఉండవని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రతి ఒక్కరూ రోజులో ఒక గంటైనా పార్టీకి.. ప్రజలకు కేటాయిస్తే ఊహించని ఫలితాలు వస్తాయన్నారు.

**పార్టీపరంగా కార్యకర్తలు.. పాలనాపరంగా ప్రజలే నాయకుడి తొలిప్రాధాన్యత..**

పార్టీ పరంగా కార్యకర్తలు.. పాలనాపరంగా ప్రజలే చంద్రబాబుకు ముఖ్యమని, ప్రభుత్వంలో ఉన్నందున మన నాయకుడు ప్రజల అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే సత్యాన్ని పార్టీ కేడర్ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. మా నాయకుడే రాష్ట్రాన్ని నిలబెట్టాడని ప్రతి కార్యకర్తల కాలర్ ఎగరేసి గర్వంగా చెప్పుకునే రోజులు వస్తాయన్నారు. కార్యకర్తల కష్టాన్ని మన నాయకులు చంద్రబాబు, లోకేశ్ అర్థం చేసుకున్నారని, ఎప్పుడు ఎలా తమసైనికుల రుణం తీర్చుకోవాలో వారికి బాగా తెలుసునని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలకు మంచిచేస్తున్న ప్రభుత్వంపై వైసీపీ కావాలనే దుష్ప్రచారం చేస్తోందని.. జగన్, వైసీపీ నేతలు.. ఆ పార్టీ సోషల్ మీడియా బృందం కల్పిత విషప్రచార కట్టడిలో పార్టీ శ్రేణులు చురుగ్గా వ్యవహరించాలని ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్రప్రగతే లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు సంకల్పం.. పట్టుదలలో మనమూ భాగస్వాములవుదామని ప్రత్తిపాటి శ్రేణులకు పిలుపునిచ్చారు

# వై.యస్ .రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలు



జూలై 8 న మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ .రాజశేఖర రెడ్డి 76 వ జయంతి సందర్భంగా చిలకలూరిపేట పట్టణం లోని మాజీ మంత్రి విడదల రజిని నివాసము నందు వైయస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించడం జరుగుతుంది. అనంతరం కేక్ కటింగ్ మరియు రక్తదాన శిబిర%శీ% నిర్వహించబడును.తదుపరి పట్టణం లోని ప్రధాన కూడళ్లలో ఉన్న వైయస్ఆర్ విగ్రహాలకు కూడా నివాళులు అర్పించడం జరుగుతుంది కావున నాయకులు ,కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము.

### వ్యాపారులారా, ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ పేరుతో

# మోసగాళ్ల బారిన పడకండి

## -మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేటలో కొందరు మోసగాళ్లు మున్సిపల్ కమిషనర్ పేరుతో ఫోన్‌లు చేసి వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారు. ట్రేడ్ లైసెన్స్‌ల రెన్యూవల్ చేసుకోవాలని, లేనిపక్షంలో దుకాణాలను సీజ్ చేస్తామని చెప్పి భయపెడుతున్నారు. చాలా మంది వ్యాపారులు ఈ బెదిరింపులకు భయపడి, వారు సూచించిన నంబర్‌కు ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపిస్తున్నారు.

ఈ విషయం మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు దృష్టికి రావడంతో ఆయన తీవ్రంగా స్పందించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక

మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు మీడియాతో మాట్లాడుతూ, ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలని 9121097923 నంబర్ నుండి వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని, వాటికి స్పందించవద్దని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చేయించుకోవాలని, మధ్యవర్తులను లేదా తన పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు.ఇలాంటి మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.వ్యాపారులు ఈ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా అనుమానం వస్తే నేరుగా మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# గొల్లపూడి గ్రామం నల్లకుంట ప్రాంతములో సుపరిపాలనలో తొలి అడుగు





అక్షర విజేత మైలవరం ప్రతినిధి

కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు ఆదేశాల మేరకు శాసన సభ్యులు వసంత కృష్ణప్రసాద్ సూచనలతో విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామం నల్లగుంట ప్రాంతం బూత్ నెంబర్ 270 పరిధిలో 150 ఇళ్లను సందర్శించి ప్రభుత్వం చేపట్టిన చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాల రూపంలో ప్రజలకి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి "బొమ్మసాని సుబ్బారావు", తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షులు నూతలపాటి వెంకటేశ్వరరావు , వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ నర్రా వాసు , తెదేపా నేతలు, బూత్ కన్వీనర్ మణి మరియు స్థానిక తెదేపా కార్యకర్తలు, తదితరులు, డోర్ టు డోర్ ప్రోగ్రామ్ లో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన ఘనంగా వేడుకలు

అక్షరవిజేత, రామకుప్పం:

మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాది జన్మదినోత్సవాన్ని పురస్కించుకొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ మరియు కేక్ కటింగ్ వేడుకలు ఘనంగా నివసించారు ఈ సందర్భంగా కుప్పంకో ఇంచార్జ్ పి వెంకటేష్ మాదిగ రామకుప్పం మండల అధ్యక్షుడు గోవింద మాదిగ మాట్లాడుతూ మాదిగ అనే కులం పేరు చెప్పుకోవడానికి బాధపడిన రోజుల నుంచి ఈరోజు భారతదేశంలో మాదిగ కులస్తులు వారి పేరు పక్కన మాదిగా అనే విధంగా రాసుకొని చెప్పుకుంటూ సగ గౌరవంగా మాదిగ పోరాటమే అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిఇచ్చిన ఎస్సి రిజర్వేషన్లు పంపిణీ అసమానంగా జరుగుతున్నందువల్ల ఎస్సీల్లో ఉండబడే 59 ఉపకులాలకు న్యాయం జరగాలని కోరుతూ 19 94 జూలై 7న ఎమ్మార్పీఎస్ ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా ఈదుముడి అనే గ్రామంలో స్థాపించారు ఎస్సీ వర్గీకరణ ఉద్యమం సుదీర్ఘ కాలం పాటు జరిగింది 30 ఏళ్ల పోరాటం తర్వాత భారత దేశ అత్యున్నత న్యాయస్థానం గౌరవ సుప్రీంకోర్టు ధర్మస్థానం ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకునే వెసులుబాటు 2024 సంవత్సరం ఆగస్టు ఒకటిన కల్పించింది 30 ఏళ్ల వర్గీకరణ పోరాటానికి సమస్త సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల మతాలు రాజకీయ పార్టీలు అన్ని సంపూర్ణమైన టువంటి మద్దతును ప్రకటించి సహకరించినందు వల్ల ప్రజాస్వామిక విజయంగా ఎస్సీ వర్గీకరణ సాధన సాధ్యమైంది అలాగే కృష్ణ మాదిగ గారు ఎస్సీ తో పాటు సమాజంలో అన్ని రకాల ప్రజానీకానికి మంచి జరగాలా ఆరోగ్యశ్రీ వికలాంగుల హక్కుల పోరాట సమితి వృద్ధులు వితంతువులు మరియు సాధారణ పెన్షన్లు పెంచడానికి ఉద్యమించారు దాన్ని ద్వారా ఫలాలు సమానంగా అనుభవిస్తున్నారు అని కొనియాడారు అలాగే ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కూటమిలో భాగస్వామ్యమైన బిజెపి నాయకత్వానికి మరియు ప్రభుత్వ యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డురు గ్రామంలో అధిక సంఖ్యతో. కుప్పం గౌరవ అధ్యక్షులు పాపన్న మాదిగ.మండల ప్రధాన కార్యదర్శి జయప్ప మాదిగ. సతీష్. కిరణ్. మంజు అధిక సంఖ్యతో మహిళలు. పెద్ద గిరిజపల్లి కేశవ యూత్ అధిక సంఖ్యతో కృష్ణానగర్ కాలనీ ఎంఈఎఫ్ లీడర్ ఆనంద్. ముని వెంకటప్ప.



రోహిణప్ప. బాబు. లింగాపురం గ్రామం నందు సుబ్రహ్మణ్యం. చలపతి. మోహన్. భాస్కర్. చెల్లి దిగానపల్లి వెంకటేష్. రాము. రమేష్. పెద్దూరు గ్రామంలో. పలని. యూత్ పెద్ద ఎత్తున వచ్చారు అన్ని గ్రామాల్లో మండల హెడ్క్వార్టర్ లో భారీ సంఖ్యతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# మందకృష్ణ పుట్టినరోజు వేడుకలు

గోపాలపురం అక్షర విజేత, గోపాలపురం మండలం పెద్దగూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు ఘనంగా గ్రామంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మందకృష్ణ మాదిగ బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధికి కృషి చేస్తూ %ూాదీజ% వర్గీకరణ రిజర్వేషన్ సాధించడంలో ముఖ్యపాత్ర పోషించారని ప్రభుత్వాలను సైతం ఎదిరించి వెనుకబడిన తరగతి వారిని అభివృద్ధి వైపు నడిపించడం ఎమ్మార్పీఎస్ వ్యవస్థ స్థాపించిన నాటి నుంచి ఎన్నో ఒడిదుడుకులు



వస్తున్న ఎదుర్కొనే రిజర్వేషన్ సాధించిన ఘనత మందకృష్ణదే అని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు.

# పట్టణంలోనిఇంట్లో భారీ చోరీ



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలో నివసించే ఇమ్మడి కృష్ణ చైతన్య ఇంట్లో జరిగినచోరీ ఇంట్లో లక్షల రూపాయల నగదు, బంగారం, వెండి, పట్టు చీరలు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు.బాధితుడు కృష్ణ చైతన్య తెలిపిన వివరాల ప్రకారం, వారి కుటుంబ సభ్యులందరూ శనివారం రాత్రి ఇంటికి తాళాలు వేసి అవనిగడ్డకు వెళ్లారు. ఈరోజు ఉదయం తిరిగి వచ్చి చూడగా, ఇంటి తాళాలు, తలుపులు పగలగొట్టి ఉండటంతో పాటు ఇల్లంతా చిందరవందరగా ఉందని గుర్తించి షాక్‌కు గురయ్యారు.దొంగలు ఇంట్లో నుంచి సుమారు రూ. 2.75 లక్షల నగదు, దాదాపు 70 గ్రాముల బంగారం, 3 కిలోల వెండి, మరియు సుమారు 40 పట్టు చీరలను అపహరించుకుపోయినట్లు కృష్ణ చైతన్య పోలీసులకు తెలిపారు. ఈ సంఘటనపై బాధితులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్

అక్షర విజేత పల్నాడు జిల్లా

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 96 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు.

సత్తెనపల్లి మండలం నాగన్నకుంట కు చెందిన షేక్.తాహిరా కు 15 సంవత్సరముల క్రితం వివాహమైనట్లు, ఇప్పటివరకు సంతానం లేకపోవడం వలన ఫిర్యాది భర్త ఆయన షేక్ హుస్సేన్ రోజు త్రాగి వచ్చి వేధిస్తున్నట్లు మరియు చీటికిమాటికి కొడుతున్నట్లు, మీకు దిక్కున చోట చెప్పుకొని బెదిరిస్తూ దౌర్జన్యం చేస్తున్నట్లు, ఇదే అదునుగా చూసుకొని ఫిర్యాది అత్త మరియు ఆడబిడ్డ దురుసుగా ప్రవర్తిస్తున్నందుకు గాను ఫిర్యాది న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.సత్తెనపల్లి మండలం భీమవరం గ్రామానికి చెందినటువంటి బలుసుపాటి కోటయ్య అను అతను ఆన్లైన్లో పరిచయమైనటువంటి గజ్జల మధుసూదన్ రెడ్డి మరియు రొంగల ప్రవీణ్ కుమార్ అను శ్రీకాకుళం జిల్లా పలాస నివాసులు ఫారెక్స్ వ్యాపారము చేస్తామని నమ్మించి, మీరు పెట్టే పెట్టుబడి పై ప్రతినెలా 10% లాభం ఇస్తామని పెట్టుబడికి ప్రేరేపించినట్లు, అందుకుగాను ఫిర్యాదు రొంగల ప్రవీణ్ కుమార్ కు 45,67,500/- పలు దఫాలు డబ్బులు పంపినట్లు, అయితే రొంగల ప్రవీణ్ కుమార్ లాభం ఇవ్వకుండా కాలయాపన చేస్తుండగా మోసపోయినట్లు గ్రహించి అసలు మొత్తం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నందుకు గాను తగిన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.సత్తెనపల్లి మండలం బట్లూరు గ్రామానికి చెందిన కట్ట నరేంద్ర అను అతను డిగ్రీ చదివి పొలం పనులు చేసుకుంటున్నట్లు, సత్తెనపల్లి పట్టణం స్టేషన్ రోడ్డు నందు ఆధార్



సెంటర్, మీసేవ సెంటర్ నడుపుతున్న జోగిపర్తి అశోక్, జోగిపర్తి వెంకటేష్ అను సోదరులు పరిచయం అయ్యి ఫిర్యాదిని డిగ్రీ చదివి ఖాళీగా ఉండటం ఎందుకు నీకు ఆధార్ సెంటర్ ఇప్పిస్తాము అని నమ్మించి ఫిర్యాది వద్ద నుండి 90,000/- డిపాజిట్ అమౌంట్ కట్టించుకుని మోసం చేసినట్లు, రెండు మూడు సార్లు వారి వద్దకు వెళ్లి డబ్బులు అడగగా నీకు చేతనైంది చేసుకో అని బెదిరించినందుకు గాను ఈ రోజు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.గురజాల మండలం మాడుగుల గ్రామానికి చెందిన కోకో హనుమంతరావు డిగ్రీ వరకు చదువుకొని ఉద్యోగ ప్రయత్నం చేస్తుండగా ఫిర్యాది మేనమామ కొడుకు అయిన తాటికొండ మల్లికార్జున రావు ను ఏమైనా ఉద్యోగం ఉంటే చూడమని అడగగా, అతను తనకు తెలిసిన స్నేహితుడు మోకిరి అఖిల్ స్వరూప్ విజయవాడ నందు మాట్రిక్స్ ఎబ్రాడ్ కన్సల్టెన్సీ నడుపుతున్నాడని చెప్పగా ఫిర్యాది మరియు అతని స్నేహితుడైన ప్రసాదం తేజ రామకృష్ణ వారి ఇరువురి తండ్రులు మరియు ఫిర్యాది బావ అయిన తాటికొండ మల్లికార్జునరావు వెళ్లి విజయవాడ ఆఫీస్ లో మోకిరి అఖిల్ స్వరూప్ ను కలవగా ఆస్ట్రేలియాలో వర్క్ పర్మిట్ వీసా ఇప్పిస్తాను అందుకుగాను ఒక్కొక్కరికి 18,50,000 ఖర్చు అవుతుందని చెప్పగా ఫిర్యాది మరియు అతని స్నేహితుడు అయిన ప్రసాదం తేజ రామకృష్ణ అంగీకరించినట్టు, ముందుగా ఒక్కొక్కరు 10,00,000/- లు చెల్లిస్తే పని మొదలు పెడతాను అని చెప్పగా ది.22/09/2024 వ తేదీన ముకిరి అఖిల్ స్వరూప్ కు చెల్లించినట్లు, ది.23/11/2024వ తేదీన వర్క్ పర్మిట్ వస్తుందని మిగిలిన డబ్బులు చెల్లించాల్సిందిగా తెలుపగా అదే రోజు 7,50,000/- రూపాయలు చెల్లించినట్లు, తరువాత కొన్ని రోజులకు ఫిర్యాదు మరియు అతని స్నేహితుడు వర్క్ పర్మిట్ వీసా అడుగుతుండగా కొన్ని రోజులకు ప్రిమి ప్యాక్ అను కంపెనీ నుండి ఆఫర్ లెటర్ వచ్చిందని ఫిర్యాది ఫోన్ కు వాట్సప్ పంపినట్లు, అంతట అది ఫేక్ లెటర్ అని తెలిసి ఆఫీసుకు వెళ్లి సంప్రదించగా కట్టినటువంటి 18,50,000/- రూపాయలు చెల్లిస్తానని గడువు పెట్టి కొన్ని నెలల తర్వాత చివరగా ది.01/07/2025 వ తేదీన డబ్బులు ఇస్తాడు అని ఆఫీసు వద్దకు వెళ్ళగా ఆఫీసు తీసివేసినట్లు తెలిసి మోసపోయినందుకు గాను ముకిరి అఖిల్ స్వరూప్ పై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.సత్తెనపల్లి పట్టణమునకు చెందిన ఎండి అనీఫ్ రహమాన్ ది.07/05/2024 వ తేదీన నరసరావుపేటకు చెందిన



హెచ్.డి.బి ఫైనాన్స్ నరసరావుపేట బ్రాంచ్ నందు ఫిర్యాదు తన స్థలమును తాకట్టుపెట్టి 5,00,000/- రూపాయలు సెక్యూర్డ్ పర్సనల్ లోన్ తీసుకున్నట్లు, తీసుకున్నప్పటినుండి ప్రతి నెల 13,247/-



ఇ.యం.ఐ చెల్లిస్తున్నట్లు, ఫిర్యాదు యొక్క ఆర్థిక పరిస్థితి బాగుండక లోను క్లోజ్ చేసుకొనుటకు సెటిల్మెంట్ కొరకు హెచ్.డి.బి ఫైనాన్స్ వారిని కోరగా వారు 3,70,000/- రూపాయలు చెల్లించినట్లయితే లోన్ క్లోజ్ చేసి ఫిర్యాదు తాకట్టు పెట్టిన డాక్యుమెంట్స్ తిరిగి ఇస్తామని చెప్పినారు.అంతట ఫిర్యాదు ది.26.06.2025వ తేదీన ఆర్.టి.జి.ఎస్ ద్వారా హెచ్.డి.బి ఫైనాన్స్ వారికి డబ్బు చెల్లించినట్లు, తదుపరి ఫైనాన్స్ వారు ఫిర్యాదుకు ఫోన్ చేసి లోన్ క్లోజ్ అయినది మీ డాక్యుమెంట్లు పది రోజులలో వచ్చి తీసుకుని వెళ్ళమని చెప్పినట్లు, తదుపరి హెచ్.డి.బి ఫైనాన్స్ కలెక్షన్ మేనేజర్ ఫిర్యాదుకు ఫోన్ చేసి మరలా మీరు 20,000/- చెల్లించితేనే మీ డాక్యుమెంట్స్ తిరిగి ఇస్తాము లేకపోతే ఇవ్వము అని, మీకు చేతనేంది మీరు చేసుకోండి అని దౌర్జన్యంగా మాట్లాడినట్లు కావున హెచ్.డి.బి బ్యాంకు మేనేజర్ గౌస్ మరియు కలెక్షన్ మేనేజర్ రవికిరణ్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని డాక్యుమెంట్లు ఇప్పించవలసిందిగా ఎస్పీని కలిసి ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు.

అదే విధంగా దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారుల కొరకు భోజన ఏర్పాట్లు చేశారు.

# కూటమి ప్రభుత్వానికి అభిప్రాయబేధాల కంటే అభివృద్ధే ముఖ్యం -: ప్రత్తిపాటి

**- 15వ ఆర్థిక సంఘం నిధులతో అత్యవసర పనులు చేపట్టండి.**

**- బీ.పీ.ఎస్ %డ% ఎల్. ఆర్.ఎస్ నిధులతో ప్రజల మౌలిక అవసరాలు తీర్చండి.**

**-పట్టణంలోని బావుల్ని శుభ్రపరిచి.. ప్రజలు వినియోగించుకునేలా చేయండి.**

**- తక్షణమే రోడ్లు.. కాలువలపై ఉన్న ఆక్రమణల్ని తొలగించాలి.**

**- పట్టణ ప్రగతి.. ప్రజాసమస్యల పరిష్కారంపై మున్సిపల్ అధికారులు..కౌన్సిలర్లతో ప్రత్తిపాటి సమీక్ష.**





అక్షర విజేత చిలకలూరిపేట

పురపాలక అధికారులు... సిబ్బంది.. కౌన్సిలర్లు పట్టణాభివృద్ధి, ప్రజాసమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, చెత్తసేకరణ వీధిలైట్లు రోడ్లు.. డ్రైనేజ్ ల నిర్మాణం.. కాలువల శుభ్రత.. తాగునీటి సరఫరాపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూడాలని మాజీమంత్రి. శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించారు.

**స్వార్థపరుల బేధాభిప్రాయాల కంటే అభివృద్ధే ముఖ్యం**

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఆయన వార్డు కౌన్సిలర్లు, అధికారులతో పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధిపనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తమ వార్డుల్లోని సమస్యలపై కౌన్సిలర్లు ప్రత్యేక దృష్టిపెట్టాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో చురుగ్గా వ్యవహరించాలని ప్రత్తిపాటి సూచించారు. ఇతర పార్టీల కౌన్సిలర్లు చెప్పినా..చెప్పకపోయినా స్థానికులతో మాట్లాడి ఆయా వార్డుల్లోని సమస్యల్ని కూడా అధికారులే పరిష్కరించాలన్నారు. కూటమిప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుంది, ప్రజాభిప్రాయాలను గౌరవిస్తుంది తప్ప... స్వార్థపరుల బేధాభిప్రాయాలను కాదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

**రూ.5.40 కోట్లతో రోడ్లు..డ్రైనేజ్ ల నిర్మాణం.. తాగునీటి సరఫరా సమస్యల్ని పరిష్కరించండి**

ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థికసంఘం రెండో విడత నిధులు రూ.1.90కోట్లతో కౌన్సిలర్లు తమవార్డుల్లో ప్రజలకు అత్యవసరమైన పనుల్ని పూర్తిచేయాలన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మంజూరైన బీ.పీ.ఎస్ %డ% ఎల్. ఆర్.ఎస్ గ్రాంట్ రూ.3.50కోట్లతో సీసీ రోడ్లు..డ్రైన్ల నిర్మాణంతో పాటు తాగునీటి సరఫరా, ఇతర అభివృద్ధిపనులు చేపట్టాలని, అందుకు అవసరమైన ప్రణాళికను అధికారులు సిద్ధం చేయాలని ప్రత్తిపాటి ఆదేశించారు.

**ఆక్రమణలు తొలగింపుపై వెంటనే దృష్టిపెట్టండి..**

పట్టణంలోని ఆక్రమణలపై వెంటనే దృష్టిపెట్టాలని.. రోడ్ల విస్తరణకు ఉన్న అడ్డంకుల్ని తొలగించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. నరసరావుపేట రోడ్డు నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వరకు, చెక్ పోస్ట్ నుంచి కళామందిర్ కూడలివరకు .. బెంగుళూరు బేకరీ నుంచి నరసరావుపేట అమృత్ దాబా



వరకు ఉన్న ఆక్రమణల్ని వెంటనే తొలగించి, రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. తాగునీటి బోర్లు వేయాలన్న ప్రజల విజ్ఞప్తుల్ని పరిశీలించాలని, దాతలు... ఆసిస్ట్ వంటి స్వచ్ఛంద సంస్థల్ని సంప్రదించి బోర్లు వేయించాలన్నారు. పట్టణంలో నిరుపయోగంగా ఉన్న బావుల్ని వెంటనే శుభ్రపరచాలని, నీటిని శుభ్రంగా తోడేసి మరలా వాటిలో చెత్తవేయకుండా ఇనుప కంచెలతో మూసివేయాలని ప్రత్తిపాటి సూచించారు. సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ కౌన్సిలర్ లు, మున్సిపల్ సిబ్బంది, నాయకులు తదితరులున్నారు.



# పేటలో కోర్టు భవన నిర్మాణానికి స్థల పరిశీలన:ప్రత్తిపాటి పుల్లారావు

అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణంలో నూతన కోర్టు భవన నిర్మాణానికి అనువైన స్థలాల కోసం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలన జరిపారు. ప్రస్తుతం కోర్టు అద్దె భవనంలో కొనసాగుతున్న నేపథ్యంలో, సొంత భవనం నిర్మించుకోవడానికి ప్రభుత్వం నుంచి స్థలం కేటాయించాలని న్యాయవాదులు కోరుతున్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, కమిషనర్ శ్రీహరి, మరియు న్యాయవాదులతో కూడిన బృందం పట్టణంలోని పలు ప్రాంతాల్లో గల స్థలాలను పరిశీలించింది. ముఖ్యంగా, ఎన్ఆర్టీ రోడ్డులోని గంగమ్మా తల్లి దేవస్థానం సమీపంలో ఉన్న స్థలాన్ని వారు పరిశీలించారు. ప్రభుత్వం స్థలం కేటాయిస్తే కోర్టుకు సొంత భవనాన్ని నిర్మిస్తామని న్యాయవాదులు తెలిపారు

# కొండవీడులో మొహర్రం ఉత్సవాల్లో పాల్గొన్న ప్రత్తిపాటి

- పీర్ల ఊరేగింపు ప్రారంభించిన ఎమ్మెల్యే

అక్షర విజేత కొండవీడు

మొహరాన్ని పురస్కరించుకొని యడ్లపాడు మండలం కొండవీడులో చేపట్టిన ఉత్సవాల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొన్నారు. త్యాగానికి ప్రతీక అయిన మొహరం వేడుకలు ముస్లింలకు అత్యంత ముఖ్యమైనవని ప్రత్తిపాటి చెప్పారు. మొహమ్మద్ ప్రవక్త మనవడు హుస్సేనీ ఆత్మత్యాగానికి గుర్తుగా ముస్లిం సోదరులు జరుపుకునే సంతాప కార్యక్రమాల్లో భాగమైన పీర్ల ఊరేగింపును ప్రత్తిపాటి ప్రారంభించారు. ఊరేగింపును జాగ్రత్తగా గమనించాలని, పూర్తయ్యేవరకు ఎక్కడా ఎలాంటి ఘటనలు లేకుండా చూడాలని స్థానిక పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, బండారుపల్లి సత్యనారాయణ, పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఎన్ సీ సి లో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

## - టి బి ఆర్ సైనిక్ స్కూల్ చైర్మన్ భోగేశ్వర రావు



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: నాయకత్వ నైపుణ్యాలు, దేశభక్తి, క్రమశిక్షణ వంటి విలువలను అలవర్చుకోవాలంటే విద్యార్థులు ఎన్ సీ సి లో భాగస్వామ్యం కావాలని టిబిఆర్ సైనిక్ స్కూల్ చైర్మన్ విజ్ఞప్తి చేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం అలంపురంలోని టిబిఆర్ సైనిక్ స్కూల్లో 2025 .. 26 సంవత్సరానికి ఎన్ సీ సి క్యాడెట్ల ఎంపిక నిర్వహించారు. స్కూల్ సీఈఓ రవికిరణ్ మాట్లాడుతూ 64 మంది విద్యార్థులు ఎంతో శ్రమించి గౌరవప్రదమైన ఈ అవకాశాన్ని సాధించగలిగారని అన్నారు. ఈ ఎంపిక కార్యక్రమం టీబీఆర్ సైనిక్ స్కూల్ అసోసియేట్ ఎన్.సీ.సీ ఆఫీసర్ బి. ధనరాజు మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది. ఈ ఏడాది మొత్తం 64 మంది విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థుల శారీరక, శిక్షణా, నైతిక విలువలు మరియు మానసిక స్థైర్యాన్ని బట్టి ఎంపికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎంపిక కార్యక్రమానికి 19 ఆంధ్ర బటాలియన్ (ఎలూరు) నుండి వచ్చిన హవల్దార్ డీబీ లిమ్బూ,హవల్దార్ రాహుల్ పాటిల్,హవల్దార్ మోహిత్ కుమార్ లు ఎంపిక అధికారులుగా హాజరయ్యారు. వారు విద్యార్థుల ప్రతిభను సమీక్షించి, శారీరక పరీక్షలతో పాటు క్రమశిక్షణ, చురుకుదనం మరియు దేశభక్తిని దృష్టిలో ఉంచుకొని ఎంపికలు నిర్వహించారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ పద్మావతి, ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏఓ నాగరాజు పాల్గొన్నారు.




# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం

అక్షర విజేత,ప్యాపిలి:
రసాయనిక ఎరువుల ఉత్పత్తుల కంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చే ఉత్ప త్తులే ఆరోగ్యరమైనవని తహసీల్దార్ భారతి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ను సోమవారం ఆమె పరిశీలిం చారు. పెద్ద పూదిళ్ళ, రాచెర్ల యూనిట్లలోని రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసిన ఆకుకూరలు, కూరగాయలు, ఆహార ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీర్ఘకాలిక ఆరోగ్యనమ న్యలను తగ్గించుకోవచ్చువమని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చెన్నప్ప, రవి కుమార్, అభిషేక్ రాజ్, పులికొండ, జనార్ధన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం..

**గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి.**

అక్షర విజేత మాడుగుల
రైతులు ఆర్థికాభివృద్దే చెందడమే కూటమి ప్రభుత్వ



లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్ధసారథి.పిలుపు నిచ్చారు. సోమవారం మాడుగులలో టీటీడీ కల్యాణ మండపంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా మంజూరైన రుణాలు, ఇన్సూరెన్స్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ కోన తాతరావు. నియోజకవర్గ శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి. సమక్షంలో జరిగినఈ కార్యక్రమానికి హాజరైన పార్ధసారథి మాట్లాడుతూ ఇప్పటి కి దాదాపు 1400 కోట్ల రూపాయల రుణాలు రైతులకు మంజూరు చేశామన్నారు.రైతులు ఆర్థికా భివృద్ధి చెందాలన్న లక్ష్యంతొ తక్కువ వడ్డీకే రుణాలు అందించడం.జరుగుతుంద

న్నారు.రైతులు ఏ పంట సాగు చేసిన వారికి తక్కువ వడ్డీకె డీసీసీబీ అందిస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు. 2, 58,88,000. విలువ గల చెక్కులను మంత్రి చేతులు మీదుగా లబ్ధిదారులకు అందజేశారు,.అనంతరం గత వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.గత ముఖ్యమంత్రి రాష్టాన్ని అప్పులు ఊబిలో నెట్టేసారని. గడిచిన 5 ఏళ్ల కాలంలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. రాష్టాన్ని గాడిలో గాడిలో పెట్టేందుకు ఆ అప్పులు తెచ్చిన చోటు, ఖర్చుపెట్టిన విధానం అర్థం చేసుకోవడానికి ఎంతో అనుభవం ఉన్నా సీఎం నారా చంద్రబాబు నాయుడు. కు గ ఆరు నెలలు సమయం పట్టిందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత



బస్ పయనం కల్పిస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు. నియోజకవర్గ పరిశీలికుడు వాసిరెడ్డి ఏసుదాసు.పెద్దేరు జలాశయ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు.మార్కెట్ కమిటి చైర్మన్ పుప్పాల అప్పలరాజు.మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వరి నారు శాస్త్రీయ పద్ధతి ద్వారా తయారు చేయుట......

## -వ్యవసాయ శాఖ ఏవో అశోక్ కుమార్.

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం కొలిమేరు రెవెన్యూ గ్రామంలో కొమ్ము దివానం రైతు పొలంలో వరి నారు వ్యవసాయ శాస్త్రీయ పద్ధతి ద్వారా వరి విత్తనాలు( చిరు సంచి లు రెండు కేజీలు) రకం ఆర్ జి ఎల్7034 పంపిణీ చేసి,



నారుమడి వ్యవసాయ శాఖ ఏవో అశోక్ కుమార్ వేయించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారి కె.వి శివకుమారి గ్రామ వ్యవసాయ

# స్నేహితుల మధ్య గొడవ కత్తితో దాడి

అక్షర విజేత గోపాలపట్నం::ఇద్దరు స్నేహితుల మధ్య మాట మాటా పెరిగి గొడవకు దారి తీసింది,దీంతో స్నేహితుని మీదె కత్తితో దాడిచేసిన సంఘటన కొత్తపాలెంలొ చోటుచేసుకుంది,స్థానికుల సమాచారం మేరకు రాజేష్, సురెంద్ర స్నేహితులు వీరిమద్య సంభాషణ జరుగుతుండగా రాజేష్ చేసిన కామెంట్ మూలంగా రాజేష్ మీద సురెంద్ర కత్తితొ దాడిచేయగా వారిరువురినీ విడిపించె క్రమంలో మరో ఇద్దరు కుర్రాల్లు మణి, కనకరాజు పైనా సురేంద్ర దాడి చేయడంతొ ఇద్దరు కుర్రాల్లు కు గాయాలు అయ్యి తీవ్ర రక్త స్రావం అవడంతొ కేజిహెచ్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు,స్థానికుల సమాచారం తొ గోపాలపట్నం పోలిసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లిఅసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన కొత్తపాలెం::: విశాఖ మహానగరంలో గోపాలపట్నం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది, గోపాలపట్నం కు కూత వేటు దూరంలో ఉన్న కొత్తపాలెం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతోంది,నగరానికి మూలన ఉండటం తొ ప్రజాప్రతినిధులు గాని, పోలీస్ అధికారులు గాని ఇటువైపు తొంగిచూసిన పాపాన పోరు,ఎదొ జరగరాని ఘోరమో సంఘటనొ జరిగితెగాని ఈ ప్రాంతం గుర్తుండదు,ఒకప్పుడు కుయ్ కుయ్ అంటూ రాత్రంతా పోలీస్ గస్తీ ఉండెది ఇపుడు అదీ లేదు,దీంతొ ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలు,గంజాయి మూకల దాడులు ఎక్కువ. అవుతున్నాయి,వీరివల్ల నష్టం జరిగిన తరువాత చర్యలు తీసుకునెకన్నా,ఇలాంటి ఆకతాయిలు రెచ్చిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు,దీనిలొ భాగంగా కొత్తపాలెంలో నిరంతరం పోలీస్ గస్తీ గాని పోలీస్ అవుట్ పోస్టు గాని ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

లిముఖ్యంగా అండర్ పాస్ వె వద్ద వైన్స్ షాపు ని తరలీంచాలి::

కొత్తపాలెం అండర్ పాస్ వె వద్ద వైన్స్ షాపు ని తరలిస్తే ఇటువంటి సంఘటనలు జరగడానికి ఆస్కారం ఉండదు,ఈ మద్యం షాపు ఉదయం తీసిన దగ్గరనుండి రాత్రి మూసెవరకూ ఈ కూడలి మందుబాబులతొ కలకల లాడుతుంది, రోడ్డు పై నడవాలంటే పాదచారులు,వాహనచోదకులు భయపడుతున్నారు,ఉదయం, సాయంత్రం కాలెజీకీ,పనులకు,ఉద్యోగాలకు పోయే మహిళలు భయపడుతున్నారు,ఏదెమయినా ఈ మద్యం షాపు ని ఇక్కడినుండి తరలిస్తెనె ఈ ఊరు బాగుపడుతుంది,ప్రజల మంచి చెడూ ఆలొచించె ప్రజాప్రతినిధి,ఈ ప్రాంతం కార్పొరేటర్ తక్షణమే స్పందిచి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలి



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని జనసేన యువనేత బొలిశెట్టి రాజేశ్ కోరారు. తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా తాడేపల్లిగూడెం మండలం ముత్యాల అంబాపురంలో వేంచేసి ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి ని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెంటపాడు మండలం జట్లపాలెం లో వెలసిన పారు పల్లి అమ్మవారి కి చీర సారీ పట్టు వస్త్రాలు సమర్పించారు. తోట రాజా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

రాజేష్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజలు భోగ,భాగ్యాలు ఆయురారోగ్యాలతో విరాజిల్లే లా అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి అని కోరారు. కూటమి ప్రభుత్వ పాలనలో నియోజక వర్గంలో రాష్ట్ర విప్,తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ చేపడుతున్న అభివృద్ధి పనులకు అమ్మ వారి ఆశీర్వాదాలు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో పుల్లా బాబి, వర్తనపల్లి కాశి , కుదుళ్ళ శ్రీను, కట్టు బోయిన కృష్ణ ప్రసాద్, సోమాలమ్మ దంపతులు, మణి రాజు, కసిరెడ్డి కన్నయ్య, మద్దాల మణికుమార్, పడాల శ్రీనివాసు, కట్టిరెడ్డి దుర్గాప్రసాద్ ,అంగిన దేవేంద్ర, భీమవరపు దిలీప్, వాసా బత్తుల పోసుబాబు, మానేపల్లి రఘురాం, నీలపాల దినేష్, నీలం సురేష్, సందక రమణ, కళ్యాణం వెంకట్, అల్లం బాల ,ఎర్ర వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ బాటలో నడవాలి

**- బిజెపికి పెద్ద వ్యవస్థ ఉంది - మండల అధ్యక్షులే సుప్రీం**

**- అందరూ పని చేయాల్సిందే**

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: భారతీయ జన సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వంటి మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పదంలో పయనిస్తో%శీ%దని, ప్రతి ఒక్కరూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బాటలోనే నడవాలని బిజెపి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి కోరారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125 వ జయంతి సందర్భంగా బిజెపి పట్టణ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ముఖర్జీకి నివాళులర్పించారు. దేశంలో విశిష్టమైన వ్యవస్థ భారతీయ జనతా పార్టీకి ఉందని శ్రీదేవి పేర్కొన్నారు. జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వం
సంతుష్టికరణ విధానాలను వ్యతిరేకిస్తూ పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ తన పదవికి రాజీనామా చేసి దేశ సమైక్యత కోసం భారతీయ జన సంఘ పార్టీని నెలకొల్పారన్నారు. కాశ్మీర్ కి ప్రత్యేక ప్రతిపత్తి ప్రతిపాదన ను వ్యతిరేకించి ఒక దేశంలో ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని, కాశ్మీర్ కు ఆర్టికల్ 370 రద్దు చేయాలని ఉద్యమిస్తూ కాశ్మీర్ రాష్ట్రానికి వెళ్లారని అక్కడి ప్రభుత్వ ఆయన ను అరెస్టు చేసి జైలు పాలు చేసిందని చెప్పారు. అక్కడ ఆయన అనుమానాస్పద స్థితిలో మరణించారన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన ముఖర్జీ వంటి మహనీయుల ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు.

మండల అధ్యక్షులు సుప్రీం:
పార్టీకి మండల అధ్యక్షులు సుప్రీమని, వారి నాయకత్వంలో ప్రతి ఒక్కరు పని చేయాల్సిందే అని స్పష్టం చేశారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావచ్చు అన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాలను అందరూ పాటించాలని స్పష్టం చేశారు.

బిజెపి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ మాట్లాడుతూ జనతా పార్టీ నేడు ఈ స్థాయిలో అభివృద్ధి చెందుతుంది అంటే ముఖర్జీ వంటి నాయకుల త్యాగాలే కారణ మన్నారు. కేంద్ర మంత్రి పదవిని తృణ ప్రాయంగా విడిచి ముఖర్జీ భారతీయ జనసంఘ్ ను స్థాపించి ముందుకు నడిపించార న్నారు. అయన ఆశయాలను సాధించేందుకు ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచే యాలని పిలుపునిచ్చారు. పట్టణ మండల అధ్యక్షులు పార్టీకి ముఖ్యమని వారి నాయకత్వంలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదపోలు వీర రాఘవులు మాట్లాడుతూ నేడు భారత దేశంలో నరేంద్ర మోడీ వంటి నేతల నాయకత్వం అభివృద్ధి చెందుతుంది అంటే నాడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వంటి మహనీయులు సిద్ధాంత బలమే కారణమన్నారు. బిజెపి నాయకులు కార్యకర్తలు ఆయన బాటలో పైనుంచి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ పార్టీలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, క్రమశిక్షణ తో ముందుకు సాగాలని కోరారు. పార్టీ అధిష్టానం ఆదేశాలమేరకు మండల కమిటీల్లో ప్రతి ఒక్కరు ఏకీకృతం గా పనిచేయాలని అన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అయినం బాలకృష్ణ, కోకన్వీనర్ రామ గారి సత్యనారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ , పట్టణ ప్రధాన కార్యదర్శులు చిట్యాల రాంబాబు, గరగా ప్రసాద్, ఉపాధ్యక్షులు లచ్చిరెడ్డి సత్యనారాయణ, శిరిగినీడి పాండురంగా రావు, కార్యదర్శులు తుమరాడ చిన్న, పోతిరెడ్డి రాజారావు, ఎస్వీ రంగారావు, కసిరెడ్డి నాగ దుర్గ, కోశాధికారి యార్నాల సూర్యనారాయణ(సూరిబాబు ), యువ మోర్చా జిల్లా కార్యదర్శి పత్స గోపాలకృష్ణ , శీతాళం విజయకుమార్, యువ మోర్చా పట్టణ నాయకులు కంచర్ల రాజా, మోటూరి వెంకటరత్నం,రూరల్ మండల ప్రధాన కార్యదర్శి కొల్లి రాజశేఖర్, మహిళమోర్చ నాయకురాలు పెంటపాడు మండల కార్యదర్శి ఆరాధ్యుల అంజిబాబు గోకా మహాలక్ష్మి, సన్నిధి లక్ష్మి దుర్గ, కళ్యాణి పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలే లక్ష్యంగా సిపిఐ మహాసభలు

## - గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి



అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో : పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలే లక్ష్యంగా జూలై 22 నుండి 24 వరకు బద్వేల్లో జిల్లా మహాసభలు, ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు, సెప్టెంబర్ 21 నుండి 24 వరకు చండీగర్ లో జాతీయ మహాసభలు జరగబోతున్నాయని సోమవారం స్థానిక జే వి భవన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించి మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగినది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ... మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన నల్లధనం వెలికితీత, పన్నుల తగ్గింపు, జన్ ధన్ యోజన ద్వారా మహిళల అకౌంట్లో లక్షల జమ, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాల కల్పన వంటి వాగ్దానాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యింది. పోరాడి సాధించుకున్న కార్మికచట్టాలను సమూలంగా మార్చి శ్రమజీవులను దోపిడీ చేసేందుకు ద్వారాలు తెరిచింది. వ్యవసాయాన్ని కార్పొరేట్కం పెనీలకు కట్టబెట్టేందుకు యత్నిస్తున్నది. కులగణనపై కుట్రలు చేస్తూ సామాజిక న్యాయానికి సమాధి కడుతున్నది. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వీర్యంచేసి, ప్రైవేట్ యూనివర్సిటీల పేరుతో అమ్మకానికి పెట్టడమే కాకుండా విద్యార్థుల మెదళ్ళలో మతవిద్వేషాలను చొప్పిస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుకంపెనీలకు కట్టబెట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దూరం చేస్తున్నది. ఆయుష్మాన్ భారత్కు నిధులు తగ్గించి అందరికీ వైద్యం అందించకుండా యోగా పేరుతో మోసం చేస్తోంది. పౌరసత్వం పేరుతో మైనారిటీలపై, సనాతనం పేరుతో దళితులపై దాడులు, బాలికలపై అత్యాచారాలు, మహిళలపై వేధింపులు పెరిగాయి. ప్రజలు, ప్రజా సమస్యలను పక్కకునెట్టి కులమతాల పేరుతో భావం, భాష, దేవుడు, దేశభక్తి పేరుతో తిండి, బట్టలపై ఆంక్షలు పెట్టి వైషమ్య రాజకీయాలను చేస్తున్నది. రాజ్యాంగంపై రాద్ధాంతం చేస్తూ, స్వతంత్ర దర్యాప్తు సంస్థలను, ఎలక్షన్ కమీషన్, న్యాయస్థానాలను, మీడియాను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ ప్రశ్నించే పార్టీల, రాష్ట్రాలపై అక్రమ కేసులు పెట్టి ఫెడరల్ స్ఫూర్తిని మంటగలుపుతోంది. పహల్గాంలో దాడికి పాల్పడిన పరాయిదేశ తీవ్రవాదులను మట్టుబెట్టలేని ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో దేశంలో పుట్టి పెరిగిన మావోయిస్టులను, గిరిజనులను కాల్చిచంపి అటవీ సంపదను ఆదానీ, అంబానీలకు కట్టబెడుతోంది. విభజన హామీలు అమలుచేయకుండా ఎగువబద్ర ప్రాజెక్టుకు జాతీయ హెూదా, బ్రిజేష్కుమార్ ట్రిభ్యునల్ తీర్పు యధావిధిగా అమలుచేయాలంటూ కృష్ణా జలాల పున:సమీక్ష పేరుతో రాష్ట్రానికి, కరువుపీడిత రాయలసీమకు తీవ్ర అన్యాయానికి ఒడిగట్టింది.రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికలహామీ అయిన సూపర్ సిక్స్ అమలుకు నోచుకోలేదు. రాష్ట్రంలో మైన్, వైన్, ల్యాండ్, శాండ్ మాఫియా పాలకపార్టీలు ఏవైనా తమ చర్యలు యధావిధిగా కొనసాగిస్తున్నాయి. ప్రాజెక్టుల పూర్తి, పరిశ్రమల ఏర్పాటుపై దృష్టిసారించడం లేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గానికి వేతనాల పెంపు, బకాయిల చెల్లింపు, ఉద్యోగభద్రత, కనీస వేతన చట్టం అమలులో తీవ్రజాప్యం జరుగుతున్నది. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్పై దాటవేత వైఖరి అవలంభిస్తున్నది. అభివృద్ధిని వికేంద్రీకించి అన్నివిధాల దగాపడ్డ, వెనకపడ్డ రాయలసీమలో వ్యవసాయ, పారిశ్రామిక, సాంస్కృతిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలనే డిమాండ్ను ప్రభుత్వం భేకాతరుచేస్తున్నది. నిత్యం కరువులతో తల్లడిల్లుతున్న సీమగొంతు తడిపేందుకు పెండింగులో ఉన్న గాలేరి-నగరి, హంద్రీ-నీవా, తెలుగుగంగ, రాజోలి, వెలిగొండ, జిల్లాలోని గండికోట, వామికొండ, సర్వరాయసాగర్, పైడిపాళెం, చిత్రావతి, మైలవరం, బ్రహ్మంసాగర్, ఎస్ఆర్ 1,2, బుగ్గవంక ప్రాజెక్టులు పూర్తిచేసి పంటకాల్వల నిర్మాణం చేపట్టి నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసచర్యలు పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించేందుకు నిధులు, నికరజలాలు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నది.జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే ఖనిజనిక్షేపాల ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటుచేస్తే వంద సంవత్సరాలకు సరిపడు ముడిసరుకు అందుబాలులో ఉన్నదని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రత్యక్షంగా 25వేల మందికి, పరోక్షంగా 1లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కుఫ్యాక్టరీ స్థాపన పాలక ప్రభుత్వాల ఎన్నికల హామీలుగా మిగిలాయి తప్ప ఆచరణలో నిర్మాణం జరగడం లేదు. ఏపిఐఐసి పేరుతో సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన దాఖలాలు కన్పించడం లేదు. జిల్లాలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా గతంలో బాగా నడిచిన చెన్నూరు చెక్కెర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం, పేపర్మిల్, దాణ ఫ్యాక్టరీ, సహకార రంగాలను ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే మూతవేయించాయి. నూతన సరళీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రైవేటురంగంలో ఉన్న స్పిన్నింగ్ మిల్లులు, కెమికల్ ఫ్యాక్టరీలు, ఆయిల్ మిల్లులు అనేకం మూతపడ్డాయి. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి (సహజవనరులు, నీళు ,, కరెంటు, భూమి, రోడ్డు, రైల్వే, ఎయిర్పోర్ట్ అన్నివిధాల అవకాశాలు ఉన్నప్పటికీ) అవకాశవాద, ఆధిపత్య రాజకీయాల మధ్య పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్నది.కడప-బెంగుళూరు రైల్వేమార్గం పనులు, కడప నగర సుందరీకరణ, బుగ్గవంక బ్యూటిఫికేషన్ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. గండికోట, బ్రహ్మంసాగర్, సిద్ధవటం, ఒంటిమిట్ట టూరిజం కారిడార్ పనులు అమలుకు నోచుకోవడం లేదు. రిమ్స్ దగ్గర ఐటి పార్క్ మైలవరం వద్ద అపెరల్ పార్క్ ఊసేలేదు. జె.యం. జె వద్ద మహిళా డైరీ అటకెక్కించబడింది. యూనివర్సిటీ అభివృద్ధికి, సి.పి. బ్రౌన్ లైబ్రరీకి నిధుల కేటాయింపులో తీవ్రంగా నిరక్ష్యం చేశారు. రిమ్స్ సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులో లేదు. పులివెందుల మెడికల్ కళాశాలలో అడ్మిషన్లు నిర్వహించకుండా అడ్డుకుంటున్నారు. ఆర్కిటెక్చర్ యూనివర్సిటీని మూసివేయాలని చూస్తున్నారు. జిల్లాలో రోడ్లన్నీ ధ్వంసమై రాక, పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కడప-తిరుపతి హైవే పనులు, కృష్ణపట్నం ఓబులవారిపల్లె మధ్య రైల్వే కనెక్టివిటీ ఊసేలేదు. జిల్లాలో విలువైన వంక, వాగు, చెరువు, రస్తా, అసైన్డ్, దేవాదాయ, భూధాన, యీనాం, వక్స్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. డికెటి స్థలాలను మాఫియా ఆక్రమించి అమ్ముకొని సొమ్ముచేసుకుంటున్నారు. ఎన్నికల ముందు అర్హులైన పేదలకు ఇండ్లు, ఇంటిస్థలం, రేషన్కార్డ్, పెన్షన్, 24గంటలూ త్రాగునీరు అందిస్తామనే ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఆచరణలో అమలు చేయడంలేదు. విధిలేక జానెడు జాగా, రెండెకరాల భూమిలో దశాబ్దాల తరబడి అనుభవంలో ఉన్నవారిని క్రమబద్ధీకరించడానికి అధికారులు నిరాకరిస్తూ అక్రమార్కుల కొమ్ము కాస్తున్నారు. నిషేధిత భూముల జాబితానుండి 22ఏ ను సవరిస్తూ పేదలకు భూములను శాశ్వితంగా దూరం చేస్తున్నారు అన్నారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ పడిగే వెంకటరమణ ఇమ్మానుయేలు విజయమ్మ పట్టణ సహాయ కార్యదర్శి పి నాగరాజు వెంకటేశు తదితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీ ప్రాంతాల లోని అక్రమ కట్టడాలను కూల్చి వేయండి –

### - ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్.

### - జిల్లా కలెక్టర్ మరియు ఆర్ డి ఒ కార్యాలయం లోని పరిపాలన అధికారి కి ఆదివాసి సంక్షేమ పరిషత్ వినతి.

అక్షర విజేత / బుట్టాయగూడెం.

ఏజెన్సీ ప్రాంతాలలోని 1/ 70 చట్టానికి విరుద్ధంగా నిర్మించుకున్న అక్రమ కట్టడాలను మరియు వాణిజ్య సముదాయాలను తక్షణమే కూల్చివేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డిమాండ్ చేసింది. ఏలూరు కలెక్టరేట్ లో ఏర్పాటు చేయబడిన గ్రీవెన్స్ నందు మరియు ఆర్డీవో కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు ఉత్తర్వులు (డబల్యుపి (పి ఐ ఎల్)295/2024) , గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు డబల్యుపి(పి ఐ ఎల్)47/2025, జి ఓ యం యస్ నెంబర్ 188 పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ ఉత్తర్వుల మేరకు జాతీయ రహదారులు ఆర్ అండ్ బి స్థలాలు, నీటి స్థలాలు, ప్రజా అవసరాల కమ్యూనిటీ స్థలాలు, ప్రభుత్వ భూములు, గ్రామ కంఠం భూములు ఆక్రమించుకుని అక్రమ కట్టడాలు కట్టిన వారిపై చర్యలు తీసుకొని ఆక్రమణలను తక్షణమే తొలగించాలని ఉత్తర్వులో పేర్కొనబడ్డాయని , అలాగే జాతీయ షెడ్యూల్ ట్రైబ్స్ కమీషన్(ఎన్ సి ఎస్ టి) ఉత్తర్వులు 2021, 1/70 చట్టం నిబంధనల మేరకు ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్స్ ఏ రకమైనటువంటి స్థిర నివాసాలు వ్యాపార సముదాయాలు కట్టుకోకూడదని , భూ బద్దలాయింపులు నాన్ ట్రైబల్స్ జరపరాదని, ఆదివాసి భూములు కబ్జా చేయరాదని పేర్కొన్నపడ్డాయి. వీటిని ఉల్లంఘించి ఏజెన్సీ ప్రాంతంలో నాన్ ట్రైబల్స్ విచ్చలవిడిగా ప్రభుత్వ భూములు ఆదివాసి భూములు ఆక్రమించుకొని స్థిర నివాసాలు కట్టుకున్నారని వ్యాపారాలు నిర్వహిస్తున్నారని అట్టి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకొని అక్రమ కట్టడాలు కూల్చివేయాలని ఆయన కలెక్టర్ కు ఆర్డిఓ కార్యాలయంలో పరిపాలన అధికారి వారిని కోరారు. ఈ నిబంధనలు అల్లూరి సీతారామరాజు జిల్లాలో కొంత మేరకు అమలవుతున్నాయని ప్రస్తుతం అల్లూరి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అక్రమ కట్టడాలు కూల్చివేత ప్రక్రియ కొనసాగుతుందని ఇదేవిధంగా ఏలూరు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతములో(కుక్కునూరు, వేలేరుపాడు, జీలుగుమిల్లి బుట్టాయిగూడెం ,పోలవరం) ని ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలను వ్యాపార సముదాయాలను తక్షణమే కూల్చివేయాలని ఆయన డిమాండ్ చేశారు. కోర్టు ఉత్తర్వులు ఇచ్చి ఇన్ని రోజులు గడిచినా సంబంధిత శాఖలు కు భూ అక్రమాలపై సంబంధించి అధికారులు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన చెందారు. కోర్టు ఉత్తర్వులు ప్రభుత్వ జీవోలు స్పష్టంగా ఉన్నప్పటికీ భూ అక్రమలపై పంచాయతీరాజ్ శాఖ, రెవెన్యూ శాఖ మరియు ఆర్ అండ్ బి శాఖ ముఖ్యంగా ఏజెన్సీలోని ఐటిడిఏ అధికారులు రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, చట్టాలను ఉల్లంఘించి అక్రమ కట్టడాలు కట్టడానికి నాన్ ట్రైబల్ కి (ఎన్ ఓ సి) పంచాయతీ శాఖ మరియు రెవిన్యూ శాఖ వారు జారీ



చేయడం వలన విద్యుత్ శాఖ వారు విద్యుత్ మీటర్లు జారి చేస్తున్నారని విద్యుత్ ఉండటం వలనే నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు వ్యాపార సముదాయాలు సులువుగా కట్టుకుంటున్నారని దీని మూలాన ఏజెన్సీలో ఆదివాసి చట్టం ఆదివాసి హక్కులు ఉల్లంఘించబడుతున్నాయని ధ్వజమెత్తారు. ఏజెన్సీలోకి నాన్ ట్రైబల్స్ వలసలు పెరిగి వాళ్ళ ఓటు బ్యాంకు పెరుగుతుందని దీంతో నాన్ ట్రైబల్స్ అభివృద్ధికి రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు మొగ్గు చూపుతున్నాయి, కానీ ఆదివాసీల చట్టాలు అమలు చేసి ఆదివాసి అభివృద్ధికి కృషి చేయడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ఏలూరు జిల్లాలోని ఏజెన్సీ లో అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాలని లేకుంటే ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు తెల్లం శ్రీను పాల్గొన్నారు.

# 'శాకాంబరీ దేవి' గా ముత్యాలమ్మ



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం మండలం ముత్యాలంబాపురంలో వెలసిన ముత్యాలమ్మ అమ్మవారిని ఆషాడ మాసం సందర్భంగా శాకంబరీ దేవిగా అలంకరించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా అమ్మవారిని ప్రజలు ఆరాధిస్తారు. మండల, పట్టణ పరిసర ప్రాంతాల నుంచి కాక దూర ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారి ని దర్శించుకున్నారు. వృత్తి, వ్యాపార, ఉద్యోగ, వ్యవసాయ రంగాలలో తమకు అన్ని విధాల అండగా ఉండాలని తమ కుటుంబాలను ఎల్లప్పుడూ కాపాడాలని కోరుతూ కొబ్బరికాయలు కొట్టి మొ క్కులు చెల్లించుకున్నారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ర్యాలీ......





అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కాకినాడ జిల్లా తుని శాఖ ఆధ్వర్యంలో తుని పట్టణంలో జులై 9 ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ ( జాతీయ విద్యార్థి దినోత్సవం) సందర్భంగా 1000 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కన్వీనర్ చందు మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల కోసం పనిచేసే విద్యా సంఘం ఏదైనా ఉందంటే అది అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మాత్రమే అని అన్నారు తునిలో ఏ విద్యార్థికి ఏ కష్టం వచ్చినా అఖిల భారత విద్యార్థి పరిషత్ అండగా ఉంటుందని మాటిచ్చారు అలాగే విబాగ్ కన్వీనర్ సత్యసాయి గారు మాట్లాడుతూ జాతీయత ఊపిరిగా జాతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా చేసుకుని విద్యార్థి పరిషత్ గత 77 సంవత్సరాలుగా దేశం కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యారంగ సమస్యల మీద నిరంతరం పోరాడుతూ ఉంది అని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా తుని అసెంబ్లీ బిజెపి కన్వీనర్ గోపాలకృష్ణ , సీనియర్ వైద్య నిపుణులు ఏబీవీపీ పూర్వ కార్యకర్త డాక్టర్ పాండురంగారావు యువ మోర్చా స్టేట్ పాలసీ అండ్ రీసెర్చ్ సేల్ కన్వీనర్ అనిరుద్ వర్మ మరియు జిల్లా ప్రెసిడెంట్ పాపారావు ,మరియు ఆర్ఎస్ఎస్ కుమార్ , ప్రసాద్ , నరసింహారావు ఏబీవీపీ డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ కుమార్ కార్యకర్తలు ఈశ్వర్,అజాయ్ ,సూర్య, హరీష్, రాజా,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# వాహనదారులు హెల్మెంట్ ఉపయోగించాల్చిన అవసరము పై అవగాహన కార్యక్రమం...

### కోటనందూరు ఎస్ఐ రామకృష్ణ.

అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు మరియు తుని సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో, కోటనందూరు ఎస్ఐ టి. రామకృష్ణ నేతృత్వంలో "హెల్మెట్ ఉపయోగించాల్సిన అవసరం" పై ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో యువకులు, బైక్ రైడర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగే ప్రమాదాల గురించి, దానికి సంబంధించిన చట్టాలు, జరిమానాలు గురించి ఎస్ఐ రామకృష్ణ వివరణ ఇచ్చారు. "మీ జీవితానికి మీరు బాధ్యత వహించాలి. హెల్మెట్ ఓ సాధారణ సాధనం కాదు %-% అది మీకు ప్రాణరక్షణ కవచం" అని వారు స్పష్టంగా తెలియజేశారు. హెల్మెట్ లేని వారి బైకులు ఆపి వారికి నిబంధనలు వివరించడంతోపాటు కౌన్సిలింగ్ అందించారు. ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించాలి అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి చొప్పించారు.



# ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోంది

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికొదిలేసిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేవలం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఇప్పుడు రైతుబంధు నిధులను విడుదల చేస్తోందని ఆయన ఆరోపించారు. సోమవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన గత బీఆర్ఎస్ పాలనను ప్రస్తుత ప్రభుత్వంతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు. "కేసీఆర్ రైతుల అవసరాలు గుర్తించి నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు, ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తోంది" అని ఆయన ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల వల్ల పాలన కుంటుపడిందని ఆయన ఆరోపించారు

# టీడీపీలో కష్టపడేవారికే పదవులు..

గతంలో జరిగిన పొరపాట్లను పునరావృతం చేయబోమని, పార్టీలో ఏమైనా తప్పులు జరిగితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామని లోకేశ్ తెలిపారు. కార్యకర్తల అభీష్టం మేరకు ఈ నెలాఖరులోగా నామినేటెడ్ పదవులైన వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ), దేవాలయ కమిటీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు, ప్రతి నాలుగు నెలలకోసారి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లేలా సరికొత్త కార్యక్రమాలను రూపొందిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై లోకేశ్ విమర్శలు గుప్పించారు. "సొంత కార్యకర్తలను కారు కింద తొక్కేసిన నేత జగన్. కనీసం వారిని పరామర్శించేందుకు కూడా వెళ్లలేదు. కానీ కందుకూరు దుర్ఘటన జరిగినప్పుడు చంద్రబాబు ప్రతి ఇంటికీ వెళ్లి క్షమాపణ చెప్పారు. మనకి, వాళ్లకి ఇదే తేడా" అని లోకేశ్ పేర్కొన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే ఆలోచించి, ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన కేడర్‌కు సూచించారు.

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కార్యకర్త ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఈ ఏడాదిలోనే నిరుద్యోగ భృతి అందిస్తామని ప్రకటించారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులను భర్తీ చేస్తున్నామని, మిగిలిన ఉద్యోగాలను కూడా పద్ధతి ప్రకారం భర్తీ చేస్తామని లోకేశ్ భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగూరు నారాయణ, ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, పలువురు ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# పవన్ ను హీరోగా చూడటం కాపుల ఖర్మ:

జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా జక్కంపూడి రాజా... పవన్‌ను లక్ష్యంగా చేసుకుని సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమాలో నాలుగు స్టెప్పులు వేసి మైక్ పట్టుకున్నంత మాత్రాన హీరో అయిపోరని, అలాంటి వ్యక్తిని హీరోగా చూడటం కాపుల ఖర్మ అని ఘాటుగా విమర్శించారు. పిఠాపురంలో వంగా గీత అధ్యక్షతన జరిగిన వైసీపీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కల్యాణ్ తనను తాను ముఖ్యమంత్రి చేసుకోవడానికి పార్టీ పెట్టారా లేక చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి పెట్టారా అని కాపు యువత ప్రశ్నించుకోవాలని జక్కంపూడి రాజా అన్నారు. వంగవీటి మోహన రంగా, ముద్రగడ పద్మనాభం వంటి వారే కాపులకు నిజమైన హీరోలని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత పవన్ ఎన్నిసార్లు పిఠాపురం వచ్చారని, ఇక్కడి ప్రజల సమస్యలను పట్టించుకున్నారా అని నిలదీశారు. రాజకీయంగా జన్మనిచ్చిన పిఠాపురంలోనే పవన్ రాజకీయంగా అంతం అవుతారని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు, రైతులు మోసపోవడం ఖాయమని ఆరోపించారు. మాయమాటలు చెప్పేవారిని మోసగాళ్లు అనడంలో తప్పేలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తామనడం దారుణమని అన్నారు. "బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ" అనే నినాదంతో ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీధికో రెండు బెల్టు షాపులు పెట్టారని, గంజాయి వ్యాపారంతో యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని విమర్శించారు. మరో నేత తోట నరసింహం మాట్లాడుతూ, పిఠాపురంలోనే కూటమిలో కుర్చీలు, జెండాలతో కొట్టుకునే స్థాయికి విభేదాలు వచ్చాయని ఎద్దేవా చేశారు

# కేసులకు భయపడేది లేదు... జగన్ జెండా వదిలేది లేదు

. కేవలం మూడు కార్లలో వెళ్లిన వంద మందిలో ఒకడినైన నాపై ఏకంగా 11 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇది కచ్చితంగా ప్రభుత్వ కక్ష సాధింపు చర్యల్లో భాగమే," అని పేర్ని నాని ఆరోపించారు. ఈ కేసులో సత్తెనపల్లి పోలీసుల తప్పేమీ లేదని, వారు కేవలం పైనుంచి వచ్చిన ఆదేశాలను పాటిస్తున్నారని అన్నారు. "అధికార పార్టీ నేతలు చెప్పినట్టు వినకపోతే బదిలీలు చేస్తామని, సస్పెండ్ చేస్తామని పోలీసులను భయపెడుతున్నారు. ఆ ఒత్తిడితోనే వారు అమాయకులపై కేసులు పెట్టాల్సి వస్తోంది" అని నాని వ్యాఖ్యానించారు.

**రాష్ట్రంలో సైకో, నరకాసుర పాలన!**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధమైన పాలన సాగడం లేదని, సైకో, నరకాసుర పాలన నడుస్తోందని పేర్ని నాని తీవ్రంగా ధ్వజమెత్తారు. "ప్రతిపక్ష నేతల గొంతు నొక్కాలనే దురుద్దేశంతోనే ఇలాంటి తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. నన్ను మహా అయితే బందరు నుంచి సత్తెనపల్లికి తిప్పుతారు, అంతకుమించి ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు. ఇలాంటి బెదిరింపులకు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ భయపడరు" అని స్పష్టం చేశారు.

# జగన్ కేసుల విచారణను వేగవంతం చేయాలి

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అసెంబ్లీకి రాలేని జగన్ ఒక పిరికిపందని, ఆయన ప్రతిపక్ష నేతగా కూడా కొనసాగేందుకు అనర్హుడని ఎద్దేవా చేశారు. అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బెయిల్‌పై బయట ఉన్న జగన్, చట్టాలను కాపాడే వ్యవస్థలనే బెదిరించేలా వ్యవహరించడం దారుణమని దేవినేని ఉమ అన్నారు. ప్రజాస్వామ్యం, న్యాయస్థానాలంటే ఆయనకు ఏమాత్రం గౌరవం లేదని విమర్శించారు. జగన్‌పై ఉన్న కేసుల విచారణను పోలీసు, న్యాయవ్యవస్థలు ఒక సవాలుగా స్వీకరించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. వైఎస్ హయాంలో పెట్టిన కేసుల కోసం తాను ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నానని గుర్తుచేశారు. గత ఐదేళ్లలో జగన్ చేయలేని అభివృద్ధిని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది కాలంలోనే చేసి చూపించారని ఉమ స్పష్టం చేశారు. "ఒక్క ఛాన్స్" అని అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఇప్పుడు మళ్లీ సింగయ్య శవం లాంటి ఘటనలతో కుయుక్తులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నేతల బుద్ధి మారడం లేదని, ఇంకా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి కుతంత్రాలు మానుకోకపోతే ప్రజలే వైసీపీని తరిమి తరిమి కొడతారని దేవినేని ఉమ హెచ్చరించారు.

# జడ్జి అధికారిక నివాసంలో భారీగా నగదు దొరకడం ఘోరమైన నేరం

జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో భారీగా నగదు దొరికిన కేసులో ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పు కారణంగా న్యాయవ్యవస్థ అనుమతి లేకుండా న్యాయమూర్తిపై కేసు నమోదు చేయడానికి వీల్లేకుండా పోయిందని ఆయన అన్నారు. సోమవారం కేరళ పర్యటనలో భాగంగా కొచ్చిలోని నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ లీగల్ స్టడీస్ (%చీఖాూూ%) విద్యార్థులు, అధ్యాపకులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జస్టిస్ వర్మ కేసును ప్రస్తావిస్తూ, ఓ హైకోర్టు న్యాయమూర్తి అధికారిక నివాసంలో అంత పెద్ద మొత్తంలో నగదు దొరకడం 'ఘోరమైన నేరం' అని అభివర్ణించారు. "ఆ డబ్బు ఎక్కడిది? దాని మూలాలేంటి? ఒక న్యాయమూర్తి ఇంటికి అది ఎలా చేరింది?" అని ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ ఘటనలో పలు చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని, దీనిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. "కేంద్ర ప్రభుత్వం చేతులు కట్టేసినట్లుగా ఉంది. 90వ దశకంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పు కారణంగా మేం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేకపోతున్నాం. నేను న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని, న్యాయమూర్తుల రక్షణను గట్టిగా సమర్థిస్తాను. అనవసరమైన వ్యాజ్యాల నుంచి వారిని కాపాడాలి. కానీ ఇలాంటి తీవ్రమైన ఘటనలు జరిగినప్పుడు మౌనంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది," అని ధన్‌ఖడ్ అన్నారు. మార్చి 14, 15 తేదీల మధ్య రాత్రి న్యాయవ్యవస్థకు ఒక చీకటి రాత్రి అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో జస్టిస్ వర్మ ఢిల్లీ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు, బయట ఉన్న ఓ గదిలో కాలిపోయిన నోట్ల కట్టల సంచులు బయటపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ విచారణ జరుపుతోంది. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు గతంలోనే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు సూచించారు.

# తెలంగాణలో జాతీయ క్రీడలు నిర్వహించాలి

రాష్ట్రంలో 'ఖేలో ఇండియా'తో పాటు ప్రతిష్ఠాత్మకమైన 40వ జాతీయ క్రీడలను నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ విన్నవించారు. ఈ మెగా ఈవెంట్ల నిర్వహణకు తెలంగాణ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. క్రీడల నిర్వహణకు అవసరమైన శిక్షణ, వసతుల కల్పన కోసం 'ఖేలో ఇండియా' పథకం కింద ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా, జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లే క్రీడాకారులకు గతంలో రైలు ఛార్జీల్లో అందిస్తున్న రాయితీని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల దేశవ్యాప్తంగా ఎందరో క్రీడాకారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

# అంతరిక్షం నుంచి ఇస్రో ఛైర్మన్‌తో మాట్లాడిన శుభాంశు శుక్లా

ఈ సంభాషణ సందర్భంగా, శుక్లా చేపడుతున్న ప్రయోగాల గురించి ఛైర్మన్ నారాయణన్ ఆరా తీశారు. మిషన్ పూర్తయ్యాక సవివరమైన డాక్యుమెంటేషన్ అందించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. ఈ మిషన్ నుంచి లభించే పరిశోధనలు, ఫలితాలు భవిష్యత్తులో భారత్ చేపట్టనున్న గగన్‌యాన్ మానవసహిత అంతరిక్ష యాత్రకు అత్యంత కీలకం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చలో ఇస్రోకు చెందిన పలువురు సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం తాను ఐఎస్ఎస్‌లో నిర్వహిస్తున్న శాస్త్రీయ అధ్యయనాల లక్ష్యాలు, ఎదురవుతున్న సవాళ్లపై శుక్లా వారికి అప్‌డేట్స్ ఇచ్చారు. ఈ మిషన్‌కు ఇస్రో నిరంతరం మద్దతు అందిస్తుందని నారాయణన్ పునరుద్ఘాటించారు. ప్రయోగానికి ముందు శుక్లాకు మార్గనిర్దేశం చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. అదేవిధంగా, మిషన్ సంసిద్ధతలో భాగంగా స్టాండ్‌బై వ్యోమగామిగా ఉన్న ప్రశాంత్ బాలన్ నాయర్‌తో కూడా ఇస్రో అధికారులు నిరంతరం చర్చిస్తున్నట్లు తెలిపారు



# దానవాయిపేట, శృంగవృక్షం గ్రామాలలో సూపరి పాలనలో పాల్గొన్న ప్రభుత్వ విప్ దివ్య..



అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం మత్స్య కారుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇవాళ కోన ప్రాంతంలో పర్యటించిన యనమల దివ్యకు గంగపుత్రులు అఖండ స్వాగతం పలికారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చొక్కా కాశీ, చొక్కా బుల్లెబ్బాయి ఆధ్వర్యంలో దానవాయిపేట్లో ఇంటింటా టీడీపీ ప్రచారం కార్యక్రమాన్ని సీనియర్ నేత యనమల రాజేష్,మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు లతో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య ప్రారంభించారు. ఇంటింటికి వెళ్ళిన ఎమ్మెల్యేకు మంగళ హారతులు పట్టిన మహిళలు మా దివ్యమ్మ పలుకే బంగారమాయే....వేట నిషేధ భృతి 20 వేలు ఇస్తామని చెప్పి మాట నిలుపుకున్న మా మంచి ఎమ్మెల్యే మా యనమల దివ్య అంటూ కీర్తించారు. ప్రతి ఇంటికి వెళ్ళిన ఎమ్మెల్యే తొలి ఏడాదిలో అమలు చేసిన పథకాలను వివరిస్తూ ఆర్థిక ప్రయోజనం పొందిన లబ్దిదారులతో జీపీఎస్ లోకేషన్ షేర్ చేసారు ఈసందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ జాలర్లకు వేట నిషేధ భృతి 20వేలు అందించామని, మున్ముందు మరిన్ని పథకాల ద్వారా మత్స్య కారులకు ఆర్థిక పరిపుష్టి అందిస్తామన్నారు. అలాగేశృంగవృక్షం గ్రామంలో పర్యటించారు. ఈకార్యక్రమంలో కాలిపోయిన చంద్రరావు,,కొయ్యా కేశవ్,గంటా లక్ష్మణ్, అంగుళూరి సుధాకర్,కొయ్యా మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం




అక్షర విజేత,ప్యాపిలి:
రసాయనిక ఎరువుల ఉత్పత్తుల కంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చే ఉత్ప త్తులే ఆరోగ్యరమైనవని తహసీల్దార్ భారతి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ను సోమవారం ఆమె పరిశీలించారు. పెద్ద పూదిళ్ళ, రాచెర్ల యూనిట్లలోని రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసిన ఆకుకూరలు, కూరగాయలు, ఆహార ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీర్ఘకాలిక ఆరోగ్యనమ స్యలను తగ్గించుకోవచ్చవమని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చెన్నప్ప, రవి కుమార్, అభిషేక్ రాజ్, పులికొండ, జనార్ధన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం..

## గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి.

అక్షర విజేత మాడుగుల

రైతులు ఆర్థికాభివృద్దె చెందడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి.పిలుపు నిచ్చారు. సోమవారం మాడుగులలో టీటీడీ కల్యాణ మండపంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా మంజూరైన రుణాలు, ఇన్సూరెన్స్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ కోన తాతరావు. నియోజకవర్గ శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి. సమక్షంలో జరిగినఈ కార్యక్రమానికి హాజరైన పార్థసారథి మాట్లాడుతూ ఇప్పటి కి దాదాపు 1400 కోట్ల రూపాయల రుణాలు రైతులకు మంజూరు చేశామన్నారు.రైతులు ఆర్థికా భివృద్ధి చెందాలన్న లక్యంతొ తక్కువ వడ్డీకే రుణాలు అందించడం.జరుగుతుందన్నారు.రైతులు ఏ పంట సాగు చేసిన వారికి తక్కువ వడ్డీకె డీసీసీబీ అందిస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు. 2, 58,88,000. విలువ గల చెక్కులను మంత్రి చేతులు మీదుగా లబ్ధిదారులకు అందజేశారు,.అనంతరం గత వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.గత ముఖ్యమంత్రి రాష్టాన్ని అప్పులు ఊబిలో నెట్టేసారని. గడిచిన 5 ఏళ్ల కాలంలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. రాష్టాన్ని గాడిలో గాడిలో పెట్టేందుకు ఆ అప్పులు తెచ్చిన చోటు, ఖర్చుపెట్టిన విధానం అర్థం చేసుకోవడానికి ఎంతో అనుభవం ఉన్నా సీఎం నారా చంద్రబాబు నాయుడు. కు గ ఆరు నెలలు సమయం పట్టిందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్ పయనం కల్పిస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు. నియోజకవర్గ పరిశీలికుడు వాసిరెడ్డి ఏసుదాసు.పెద్దేరు జలాశయ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు.మార్కెట్ కమిటి చైర్మన్ పుప్పాల అప్పలరాజు.మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

